నేడు టీజేఎస్ ప్లీనరీ

ముషీరాబాద్: తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్లీనరీ సభను ఈనెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో జరిగే ఈ ప్లీనరీ సభకు టీజేఎస్ కార్యకర్తలు, నాయకులు తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కొదండరాం హాజరవుతారని తెలిపారు.

రేపు ఓంకార్ శత జయంతి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: తెలంగాణ సాయుధ పోరాట యోధులు ఎంసీపీఐ(యూ) వ్యవస్థాపకులు మద్దికాయల ఓంకార్ శత జయంతి వేడుకలు ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వనం సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా 'పౌర హక్కుల పరిరక్షణ.. ఓంకార్ పాత్ర'అనే అంశంపై సెమినార్‌లు నిర్వహిస్తున్నమని పేర్కొన్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్‌లు, మేధావులు, కవులు, కళాకారులు పాల్గొంటారని తెలిపారు.

ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలి

కాచిగూడ: బస్తీల్లో, రోడ్లపై పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని కాచిగూడ కార్పొరేటర్ ఉమారాణి సూచించారు. మంగళవారం కాచిగూడలో జీహెచ్‌ఎంసీ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు సూచనలు, సలహాలు చేశారు. చెత్తను, మట్టికుప్పలను తొలగించకపోవడం వల్ల స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ డాక్టర్ హేమలత, సిబ్బంది తిరుపతి నాయక్, విజయ, రాందాసు, రామారావు, నర్సయ్యయ, సోమయ్య, వేణు, స్రవంతి, ప్రవీణ్ చంద్ర, దేవా, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి

అంబర్‌పేట: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శిగా యోగేష్‌గౌడ్ నియమితులయ్యారు. తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

అర్హులకు రేషన్‌కార్డులు మంజూరు చేయాలి

చిక్కడపల్లి: అర్హులందరికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్ అన్నారు. మంగళవారం సహాయ పౌర సరఫరాల అధికారిణి దీప్తితో ఆమె సమావేశమయ్యారు. నమోదు చేసుకున్న నూతన కుటుంబ సభ్యుల పేర్లు, రేషన్ అందని ప్రజలకు రేషన్ అందించాలని అధికారిణిని కోరారు. డివిజన్‌లోని పేదలకు అర్హులైన వారందకి రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ ఇన్‌స్పెక్టర్ స్వర్ణలత, చెకింగ్ ఇన్‌స్పెక్టర్ రెహమాన్, బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, ఆనంద్‌రావు, సాయికుమార్, రాజేందర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

కాచిగూడ: మున్నూరుకాపులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపులను పూర్తిగా విస్మరించిందని ఆయన ఒక ప్రకటనలో ఆరోపించారు. బీసీలలో అత్యధిక శాతం జనాభా కల్గిన మున్నూరుకాపులకు మంత్రివర్గంలో స్థానం లేకపోవడం విచారకరమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రెండు, మూడు మంత్రి పదవులు మున్నూరుకాపులకు ఉండేవని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మొదటి సారి మున్నూరు కాపులకు అవకాశం లేకుండా పోయిందన్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు మంత్రివర్గంలో అవకాశం కల్పించాల్సి ఉన్నా పట్టించుకోలేదని అన్నారు.

పార్కింగ్ కష్టాలు..!

- పార్కింగ్ జోన్లు లేక వాహనదారుల అవస్థలు
- షాపింగ్ కాంప్లెక్స్‌ల వద్ద నో పార్కింగ్ స్థలాలు
- పార్కింగ్ స్థలాలు లేని కాంప్లెక్స్‌లకు అనుమతులు ఎలా ఇస్తున్నారు?
- ప్రధాన రోడ్లపైన, అంతర్గత వీధుల్లోనే వాహనాల నిలిపివేత



శివం రోడ్డులో యూనియన్ బ్యాంక్ ఎదురుగా రోడ్డు పక్కనే వాహనాల పార్కింగ్



న్యూ రామాలయం వెళ్లే దారిలో..

నల్లకుంట: అంబర్‌పేట నియోజక వర్గంలో వాహనాలకు పార్కింగ్ జోన్లు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మరో వైపు రోడ్డుకు ఇరువైపుల వాహనాలు నిలుపుతుండడంతో వాహనాల రాకపోకలు, పాదచారులకు అవస్థలు తప్పడం లేదు. ముఖ్యంగా నల్లకుంట డివిస్‌లోని ప్రధాన రహదారులకు దగ్గరగా స్థలాలున్న పలువురు యజమానులు పార్కింగ్ స్థలం లేకుండానే నిర్మాణాలు చేపట్టారు. ప్రధాన కూడళ్లలో రోడ్డుకు ఇరువైపులా నిర్మాణాలు ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన వాహనదారులు రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపివేయడంతో సామాన్య ప్రజలు ఆ దారి వెంట వెళ్లాలంటేనే జంకుతున్నారు.

తప్పని తిప్పలు..

◆ నల్లకుంట డివిజన్‌లోని శంకరమఠం నల్లకుంట ఫీవర్ ఆస్పత్రి రోడ్డులో పలు ప్రైవేటు ఆస్పత్రులు, విద్యా సంస్థలు, షాపింగ్ భవనాలు ఉన్నాయి. శంకరమఠం కూరగాయల మార్కెట్ రోడ్డులో పలు ఓ షాపింగ్ కాంప్లెక్స్, మెకానిక్ షాపులు, బ్యాంకులు, కిరాణ దుకాణాలు, తిలక్‌నగర్ రోడ్డులో పలు బ్యాంకులు, ఏటీఎం సెంటర్లు, మద్యం దుకాణాలు, కిరాణ స్టోర్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉన్నాయి. అలాగే 6 నంబర్ చౌరస్తా నుంచి శివం ఓయూ కమాన్ వరకు పలు బ్యాంకులు, దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, జ్యూస్ సెంటర్లు, టీ స్టాల్స్, మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. వీటికి తోడు చిరు వ్యాపారులు తమ రోడ్లపైనే తోపుడు బండ్లు రోడ్లపైనే నిలుపుతున్నారు. నిత్యం అవసరాల నిమిత్తం ప్రజలు ఈ దారుల వెంట వెళ్తుంటారు. వస్తు సామగ్రి కొనుగోలు చేయాల్సిన సమయంలో దుకాణాల ముందు, పక్కన ఉండే అంతర్గత వీధుల్లో తమ వాహనాలు పార్కింగ్ చేయడంతో ప్రజలు ముందుకు వెళ్లలేక, బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో పార్కింగ్ స్థలాలు ఏవీ?

◆ నిబంధనల ప్రకారం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపడితే ముందు భాగంలో వాహనాల పార్కింగ్ కోసం స్థలం కేటాయించాలి. కాని టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణా లోపం, అవినీతి కారణంగా ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేకుండా భవన నిర్మాణాలు వెలుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇక్కడ ఎక్కడా పార్కింగ్ జోన్లు లేకపోవడంతో రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీంతో ఈ రహదారుల్లో రాకపోకలు సాగించే ఇతర వాహనదారులు, పాదచారులు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



కార్మిక సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు భాస్కర్

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని... ప్రభుత్వ రంగ పరిశ్రమల ప్రైవేటీకరణ ఆపాలని.. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరిచుకోవాలనే డిమాండ్‌తో జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వివిధ కార్మిక సంఘాలు, ఫెడరేషన్‌ల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాలడగు భాస్కర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని అన్నారు. టీయూసీఐ నాయకులు కె.సూర్యం మాట్లాడుతూ.. నిత్యావసర ధరలతో పాటు నిరుద్యోగం తారాస్థాయికి చేరిందన్నారు. మోదీ సర్కార్ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలన నాయకులు రెబ్బ రామరావు, జె. వెంకటేష్, కుమారస్వామి, నరిసింహ, విజయకుమార్ యాదవ్, ఎంకే బోస్, భరత్, వెంకటరామయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



అవగాహన సదస్సులో డా.విష్ణుప్రియ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని అంబేడ్కర్ విద్యాసంస్థల డైరెక్టర్ డా. విష్ణుప్రియ అన్నారు. మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఎంబీఏ కళాశాలలో ప్రపంచ థీమ్ ప్లాస్టిక్ అనే అంశంపై సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన పెంచుకొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ఎంబీఏ విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడంపై వినూత్న ఆలోచనలు, పరిశోధనలను ప్రదర్శించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.అంజన్‌కుమార్, ప్రొ.అప్పలయ్య మీసాల పాల్గొన్నారు.

మహంకాళి ఆలయ అభివృద్ధికి సహకరించాలి



మంత్రి కొండా సురేఖకు సమస్యను వివరిస్తున్న అంబర్‌పేట ఆలయ ప్రతినిధులు

అంబర్‌పేట: అంబర్‌పేట మహంకాళి ఆలయ అభివృద్ధికి సహకరించాలంటూ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రతినిధులు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు. మంగళవారం వారు మంత్రి కార్యాలయంలో కలిసి బోనాల వేడుకలకు రావాలని ఆహ్వానించారు. అలాగే ఆలయం ఎదురుగా ఫ్లైఓవర్ సర్వీసు రోడ్డు సమస్య తీవ్రంగా ఉందని మంత్రికి వివరించారు. దీంతో భక్తులకు ఇబ్బందులు తలెత్తున్నాయని తెలిపారు. దీనిపై ప్రత్యేక చొరవ తీసుకుని పరిష్కరించాలని ఆమెను కోరారు. అలాగే ఆలయ సమీపంలో కొంత ప్రభుత్వ స్థలం ఉందని దానిని ఆలయానికి కేటాయించాలని తెలిపారు. వీటిపై స్పందించిన మంత్రి పరిష్కారానికి చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు దుర్గాప్రసాద్ రెడ్డి, రంగంపల్లి రాజు, సుధాకర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగభూషణంకు సత్కారం

కాచిగూడ: టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నాగభూషణంను మంగళవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి తొలుపునూరి కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ నేతలు నాగభూషణంకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు లక్‌పతి యాదగిరి గౌడ్, వికాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గ సమావేశం డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ అధ్యక్షతన మంగళవారం జరిగింది. అడిక్‌మెట్‌లోని లలితానగర్‌లో జరుగనుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూస రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మహంకాళి జిల్లా శక్తికేంద్రాల కో-కన్వీనర్ ఆర్.శేషసాయి హాజరయ్యారు. అడిక్‌మెట్ డివిజన్ ఉపాధ్యక్షులుగా సుజాత, ఎస్.చంద్రశేఖర్, ఓంప్రకాష్, ఎస్.ప్రదీప్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా కె.రాజ్‌కుమార్, జి.జనార్దన్‌రెడ్డి, కార్యదర్శులుగా కవిత, శ్రీకాంత్, ఎస్.బాలరాజ్, ఎం.నర్సింగ్, కోశాధికారిగా కుమారిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇప్పటికే పాశం అనిల్‌కుమార్‌యాదవ్‌ను నియమించారు.

మంత్రి లక్ష్మణ్‌కు సత్కారం

కాచిగూడ: జగిత్యాల ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుకు మణికంఠ నేతృత్వంలో పలువురు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

దేవాలయ అభివృద్ధికి కృషి

చిక్కడపల్లి: వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నామని ఆలయం పునరుద్ధరణ కమిటీ చైర్మన్ జానకీసుధాకర్ అన్నారు. ఆలయ ఆధునికీకరణలో భాగంగా శ్రీరామ నామంతో చేసిన వెండి నమూనా గుట్టను మంగళవారం సాయంత్రం ఆలయంలో ప్రదర్శించారు. ఆలయ తలుపులు, దర్వాజ, గర్భాలయాన్ని వెండితో అలంకరిస్తున్నామని తెలిపారు. రూ.5వేల నుంచి పైగా అందించిన దాతల పేర్లతో కూడిన శిలాఫలకాలను ఇక్కడ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎం.దేవనాథం, అర్చకులు కందాళ వెంకటాద్రి, సభ్యులు శ్యామ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ ఇవ్వాలి

ముషీరాబాద్: పెంచిన బస్‌పాస్ ధరలను వెంటనే వెనక్కి తీసుకొని విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ అందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌వీ శ్రీకాంత్, పి.నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా బస్‌పాస్ చార్జీలు పెంచి విద్యార్థులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో నగరంలో విద్యార్థులకు సాధారణ నెల బస్‌పాస్ రూ.400 ఉంటే దానిని రూ.600లకు పెంచారని, మూడు నెలల బస్‌పాస్‌ను రూ.1200 నుంచి రూ.1800 పెంచడం అంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 11 లక్షల విద్యార్థులపై అదనపు భారాన్ని మోపడమేనని తెలిపారు. నగరాలలో ఉదయం, సాయంత్రం రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులని అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. బస్సులను పెంచమంటే బస్ చార్జీలను పెంచడం ప్రభుత్వ నీతిమాలిన చర్యని విమర్శించారు.

బస్‌పాస్ చార్జీలు తగ్గించకుంటే ఉద్యమిస్తాం: రాజేందర్ పటేల్‌గౌడ్

కాచిగూడ: పెంచిన విద్యార్థుల బస్‌పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నింబోలిఅడ్డలోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. అసలే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పుడు బస్‌పాస్ చార్జీలను పెంచి భారం మోపుతున్నారని అన్నారు. పేద విద్యార్థులను చదువుకోకుండా విద్యకు దూరం చేసే కుట్రలో భాగంగా ప్రభుత్వం ఇలా చేస్తోందని ఆరోపించారు. బస్‌పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలని లేకుంటే విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

మూడు నెలల సమయం కావాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

చిక్కడపల్లి: చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్‌లో దుకాణాలను ఖాళీ చేసేందుకు మూడు నెలల సమయం కావాలని మున్సిపల్ మార్కెట్ మర్చంట్స్ అసోసియేట్ ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్ కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అసోసియేషన్ ప్రతినిధులు కలసి వినతిప్రతాన్ని అందజేశారు.

మహిళల సమానత్వ సాధనకు ఉద్యమించాలి



ఐద్వా రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న టి.జ్యోతి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: మహిళల సమానత్వ సాధన కోసం ఉద్యమించాలని ఐద్వా సీనియర్ నాయకురాలు టి. జ్యోతి అన్నారు. మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఐద్వారాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో టి. జ్యోతి మాట్లాడుతూ... రోజురోజుకు జరుగుతున్న రాజకీయ పరిణమాలను అర్థం చేసుకొని మహిళల సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంవీ అబ్బాస్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, బాలికలపై దాడులు, హింస పెరుగుతోందని తెలిపారు. స్త్రీని రెండో పౌరురాలిగా చూడటం సరైంది కాదన్నారు. మహిళ సమానత్వ సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వారాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, కేఎస్ ఆశాలత, బుగ్గవీటి సరళ, టి.ప్రభావతి, ఎస్.రత్నమాల, మహేశ్వరి, వినోద, పి.శశికళ, పి.అనురాధ, వై.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి



జీహెచ్‌ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మంగళవారం జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త పనుల కోసం ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న రోడ్లు, పార్కులు, నాలాల అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఈఈ, ఏఈలు పాల్గొన్నారు.

దళితుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి కుసుమ ధర్మన్న



మాట్లాడుతున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, జనార్దనమూర్తి, లంక లక్ష్మీనారాయణ, మాణిక్, గరిమెళ్ళ సీత

చిక్కడపల్లి: వివక్షత ఎదుర్కొంటున్న దళితుల కోసమే కాక సమాజంలో ఉన్న పలు రుగ్మతలపై అవిశ్రాంతంగా పోరాడిన గొప్ప వ్యక్తి కుసుమ ధర్మన్న అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభల తొలి దళిత కవి, ఉద్యమకారుడు కుసుమ ధర్మన్న యాదిలో.. నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను తెలువారికి పరిచయం చేసిన ధర్మన గాంధీ అనుచరుడు అయినప్పటికీ దళితుల విషయంలో రాజీ పడలేదన్నారు. తెలంగాణ ప్రాంతం భాగ్యరెడ్డి వర్మతో కలసి హైదరాబాద్ నగరంలో పలు ఉద్యమ సభలు జరిపారని గుర్తు చేశారు. అంటరాని తనం పోయినప్పుడే నిజమైన స్వాతంత్రం అని ధర్మన్న చెప్పేవారని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళా జనార్దనమూర్తి, యువకళా వాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, సినీనటుడు మాణిక్, గాయని గరిమెళ్ళ సీతులు పాల్గొన్నారు.

అంబర్‌పేటపై చిన్నచూపు!

- టీపీసీసీ పదవుల్లో అంబర్‌పేట నేతలకు దక్కని చోటు
- జాతీయ నేత అని చెప్పకునే వీహెచ్ ఇలాఖాలో ఒక్కరికీ రాని పదవి



అంబర్‌పేట: జాతీయ పార్టీ ప్రకటించిన పదవుల్లో అంబర్‌పేట నియోజకవర్గానికి ప్రాతినిత్యం లేకుండా పోయింది. జాతీయ స్థాయి నాయకులు ఉన్నప్పటికీ రాష్ట్ర కమిటీలో ఒక్కరికి చోటు దక్కలేదు. దీంతో అంబర్‌పేట జెండా మోసిన సీనియర్ నాయకులకు సైతం ఉపాధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పదవులు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రాష్ట్ర కమిటీలో అంబర్‌పేట నాయకులకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై స్థానిక నేతలను విస్మయానికి గురిచేసింది. రెండు రోజుల క్రితం టీపీసీసీ విస్తరణలో భాగంగా తమకు చోటు ఖాయమని భావించిన నియోజకవర్గం నేతలకు నిరాశే మిగిలింది. కనీసం ఒకరిద్దరికి కూడా చోటు దక్కకపోవడం పట్ల పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అన్ని వేళ్లు వీహెచ్ వైపే..?

◆ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అంటే వీహెచ్... వీహెచ్ అంటే కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీకి అత్యంత విశ్వసనీయతకు పేటెంట్ అని చెప్పుకునే వీహెచ్ ఇలాఖాలో ఒక్కరికి కూడా పదవి రాకపోవడం గమనార్హం. జాతీయ స్థాయిలో వ్యవహారాలు చక్కదిద్దే నేత వీహెచ్ నియోజకవర్గానికి ఒక్క పదవి రాకపోవడంపై అందరూ అతడి వైపే చూస్తున్నారు. కమిటీలో స్థానం దక్కకపోవడంపై వీహెచ్‌కు పార్టీలో ప్రాధాన్యం తగ్గిందా? లేక ఎవరికి పదవి వద్దని అనుకున్నారా? అని స్థానిక పార్టీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

అసలే పార్టీ బలహీనం....

◆ అంబర్‌పేటలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. దశాబ్దాల తరబడి శాసనసభకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రాతినిధ్యం లేదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ హయంలో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో ఏడు డివిజన్లలో ఐదు కాంగ్రెస్ గెలిచింది. అనంతరం వచ్చినా ఏ ఎన్నికల్లో కాంగ్రెస్ కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో పెద్దగా పార్టీ ప్రభావం చూపడం లేదు. బలహీనంగా ఉన్న ప్రాంతానికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడంతో పార్టీ మరింతగా బలహీన పడే అవకాశం ఉంది.

ముషీరాబాద్‌కు పెద్దపీట



జి.నాగభూషణం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



సంగిశెట్టి జగదీష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు

- టీపీసీసీ పదవుల్లో ఐదుగురికి చోటు
- బీసీ, ఎస్సీలకు ప్రాధాన్యం



ఆర్.కల్పనయాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ముషీరాబాద్: కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన టీపీసీసీ నూతన కార్యవర్గంలో ముషీరాబాద్ నియోజకవర్గానికి పెద్దపీట వేశారు. ఐదుగురు సీనియర్ కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించారు. అందులో ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఇద్దరు ఉపాధ్యక్షులు. ఇందులో బీసీ, ఎస్సీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సామాజిక సమతుల్యాన్ని పాటించారు. టీపీసీసీలో స్థానం సంపాదించిన వారిలో జి.నాగభూషణం(ప్రధాన కార్యదర్శి) గతంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డు చైర్మన్‌గా వ్యవహరించారు. ముషీరాబాద్‌లో సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన నాగభూషణం ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ముఖ్య అనుచరుడు.

◆ ఇక ముషీరాబాద్ నియోజకవర్గంలో రెండు సార్లు కార్పొరేటర్‌గా విజయం సాధించిన ఆర్.కల్పనయాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని పొందారు. ఈమె మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్‌కు అత్యంత ముఖ్య అనుచరురాలు.

◆ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరి కొద్ది కాలానికే మళ్లీ కాంగ్రెస్‌లో చేరిన సంగిశెట్టి జగదీష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవిని దక్కించుకున్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో లోక్ జన శక్తి పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సంగిశెట్టి జగదీష్ గతంలోనే టీపీసీసీ ఉపాధ్యక్షులుగా, ప్రొటోకాల్ మెంబర్‌గా కొనసాగారు.

◆ ఇక మరో సీనియర్ నాయకులు ఎస్.సురేష్‌కుమార్, రమేష్‌బాబులకు రాష్ట్ర ఉపాధ్యక్షుల పదవి దక్కింది. ఏదైనప్పటికి ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి ఎంతో మంది టీపీసీసీలో అవకాశం కోసం ఎదురు చూసినప్పటికీ కొంత మందికి నిరాశ ఎదురై మరికొంత మందికి టీపీసీసీలో స్థానం దక్కింది.

IN THE COURT OF THE HON'BLE XI ADDL CHIEF JUDGE CITY CIVIL COURT, HYDERABAD. AT: HYDERABAD
O.S. No. 210 of 2025

Between:
1.SMT. M. KASTURI, W/o. Late M. Samba Murthy, Aged about 76 years, Occ: Housewife, 2. MANDALAPU RAMAKRISHNA, S/o. Late Mandalapu Samba Murthy, Aged about 49 years, Occ: Private Employee, Both are residents of H.No.1-3-183/40/91, SBI Colony, Gandhi Nagar, Hyderabad-500 080.
...PLAINTIFFS

AND
1.The Tahsildar, Musheerabad Mandal, Hyderabad District, Telangana State
2. All Concerned ...DEFENDANTS

NOTICE

To,
Please take notice that the above case is filed by the plaintiffs for declaration of legal heirs of the deceased M. Samba Murthy alias Mandalapu Samba Murthy, M. Srinivasa Murthy, and M. Ramadevi Consequently, to declare that the Plaintiffs are the owners of the suit schedule property being the legal heirs of the deceased M. Samba Murthy alias Mandalapu Samba Murthy, M. Srinivasa Murthy, and M. Ramadevi. The said suit is posted for appearance of defendant no. 2 i.e. all concerned parties on 11-07-2025 at 10:30 A.M. If any persons do not appear in person or through their counsel on the said date, the case will be heard and determined in your absence.

SCHEDULE OF PROPERTY : All that part and parcel of House bearing municipal No 1-3-183/40/91, PTIN No 1090103053, and 1-3-183/40/91/A PTIN No 1090102281, Plot No 91,, admeasuring 400 sq. yards,consisting of ground floor and first floor in ward No. 1 and block No. 3 situated at Tallabasti, presently known as SBI Colony,Gandhi Nagar, Hyderabad- 500080, Telangana State and bounded by: NORTH: H.No 1-3-183/40/92, Plot No 92 SOUTH : H.No 1-3-183/40/90, on Plot No.90:EAST:50'Wide Road WEST: Open Nala

(BY THE ORDER OF THE COURT)
P.BUTCHI BABU, CH VIJAY KUMAR, J VENKATESH
ADVOCATES
Flat No.201, Rajit Towers, DilSukhnagar, Hyderabad. Ph:9848283353
Counsel for the Plaintiffs